## వైభవంగా గోవిందరాజ స్వామివారి ప్రణయ కలహోత్సవం





18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం | 14 ఫిబ్రవరి 2025 | పేజీలు 9


## ఎస్సీ నియోజకవర్గంలో...

# అగ్రవర్ణాల పెత్తనమా ?



**దళిత ప్రజాప్రతినిధుల ఆత్మస్థైర్యాన్ని అణిచివేసే వ్యూహం...**

**సుపరిపాలనకు బాటలు వేయాల్సింది పోయి స్వప్రయోజనాల కోసం పాకులాట...**

**ఇప్పటికైనా తీరు మారేనా..? దళిత ప్రజాప్రతినిధుల ఆత్మగౌరవం నిలిచేనా..!!**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు అభాస పాలవుతున్నాయి. ఎన్నికల సంఘం కేటాయించిన ఎస్సీ నియోజకవర్గాల్లో దళిత ప్రజా ప్రతినిధుల ఆత్మగౌరవం అగ్ర వర్ణాల అహంభావం సాక్షిగా మంట కలిసి పోతోంది. ఫలితంగా స్వేచ్ఛాయుత వాతా వరణంలో ప్రజలకు మెరుగైన పాలన అందించాల్సిన దళిత ప్రజాప్రతినిధుల ఆత్మస్థైర్యం దెబ్బతింటుండడంతో ఆయావర్గాలు అగ్రవర్ణాల తీరును తూర్పార పడుతున్నాయి. ఇది ఎక్కడో మారుమూల జిల్లాల్లో జరుగుతున్న వ్యవహారం కాదు.

తిరుపతి నెల్లూరు ఉమ్మడి జిల్లాల్లోని గూడూరు, సూళ్లూరుపేట, సత్య వేడు నియోజకవర్గాల్లో చోటు చేసుకోవడం గ్రహనీయం.

అసలు విషయానికొస్తే సూళ్లూరుపేట నియోజకవర్గంలో మహిళా

మిగతా 2లో

## సౌకర్యాలకు నోచుకోని రాగన్నపల్లి

# జగనన్న లేఔట్





**ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో గృహ నిర్మాణం**

**జగనన్న గుహలుగా మిగిలిన కాలనీ**

**కూటమి ప్రభుత్వంపై కోటి ఆశలతో ఎదురుచూస్తున్న జగనన్న కాలనీ వాసులు**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** గృహాలు కాదు.. ఊర్లు నిర్మిస్తున్నాం.. ప్రజలు సకల సౌకర్యాలతో జీవితాలు గడపొచ్చు... ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గృహ నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కల్పిస్తున్నామంటూ గత ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టింది. గత ప్రభుత్వంలో నిర్మించిన 1000 గృహాల్లో 40శాతంమంది కూడా నివాసం ఉండటం లేదు. నివాసముంటున్న వారికి ఎలాంటి సౌకర్యాలు లేక అల్లాడుతున్నారు. తాగునీరు, వీధిలైట్లు, రోడ్లు లాంటి కనీస వసతులు ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించింది అనడానికి రాగన్న పల్లె జగనన్న లేఅవుట్ సజీవ సాక్ష్యం. పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని ఈ జగనన్న కాలనీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధుల ద్వారా 2018-2021లో 1000గృహాలు నిర్మించారు. దాదాపు 80% గృహాలు పూర్తి సౌకర్యాలు లేకపోవడంతో కొంతమంది మాత్రమే నివాసాలు ఉంటున్నారు. ఇక్కడ పేరుకు మాత్రం జగనన్న

మిగతా 2లో

## నిరుద్యోగ యువతకు బాసటగా కూటమి ప్రభుత్వం

**సిడాప్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి**

**క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తోందన్నారు. దేశంలోని అతి పెద్ద నైపుణ్య శిక్షణ సంస్థగా పేరొందిన "సీడాప్" అనే సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఉపాధి, మార్కెట్ ఆధారిత నైపుణ్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రతి పేద గ్రామీణ కుటుంబానికి వ్యవస్థీకృత రంగంలో ఉపాధి అవకాశాన్ని కల్పించాలన్నదే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. ఈ నేపథ్యంలోనే సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ సంస్థలో 18 నుంచి 35 ఏండ్ల వయసు కలిగిన నిరుద్యోగ యువత ఉపాధి కోసం క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఉపాధి పొందేందుకు అవకాశం కల్పించారన్నారు. ఈ సదా అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వి నియోగం చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు.

## పల్లె పండుగలో చేపట్టిన పనులు

# నెలాఖరికి పూర్తి చేయాలి: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేసి ఈ ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని ఎలాంటి అలసత్వం సహించేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నుండి పంచాయతీ రాజ్, డ్వామా అధికారులతో పల్లె పండుగలో భాగంగా మంజూరైన అభివృద్ధి పనుల పురోగతి పై వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన గ్రామ అభివృద్ధి పనులు సీసీ రోడ్లు ఈ వారం చివరికి 16 కోట్ల రూపాయలు, వచ్చే వారాంతానికి 24 కోట్లు ఖర్చు పెట్టి మొత్తం 40 కోట్ల రూపాయల పనులు పురోగతి చూపాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్ష్యం మేరకు ఇంజనీరింగ్ పనులు, సి సి రోడ్ల నిర్మాణం, అనిమల్ షెడ్స్ తదితర పనులను వేగవంతం చేయాలని అన్నారు. పుత్తూరు, సత్యవేడు, నాగలాపురం, వడమాలపేట మండలాలు లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయని పురోగతి చూయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ, డిఈలు, ఏఈలు, ఎంపిడిఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.



# రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య

**కోట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని కోట మండల వ్యవసాయ శాఖ అధికారి కె నిరంజన్ కుమార్ తెలిపారు.ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమమన్నారు.

**రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు:**

రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య వస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందన్నారు.రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుందని నిరంజన్ కుమార్ తెలిపారు.ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందన్నారు.

భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యం పై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుందన్నారు.సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుందని, నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుందన్నారు. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది.

**నమోదు విధానం...** రైతులు వారి ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

# మహా శివరాత్రి పోస్టర్లను ఆవిష్కరణ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు మండలం రామగిరిలోని వాలీశ్వర స్వామిని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకు దర్శన భాగ్యం కల్పించారు.ఎమ్మెల్యేకు గ్రామ పెద్దలు, ఈఓ ఆలయ మర్యాదలు చేయగా, అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఈఓ లత తో కలిసి ఎమ్మెల్యే మహా శివరాత్రి బ్రహ్మోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు సుమాంజలి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్దు రాజు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన పంచాయతీ కార్యదర్శి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండల పరిధిలోని కల్లుపల్లి గ్రామంలో ఉన్న హెచ్ డబ్ల్యు అంగన్వాడీ కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ కుమార్ సందర్శించడం జరిగింది. అనంతరం అంగన్వాడి కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న పిల్లలకు రుచికరమైన నాణ్యవంతమైన ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సామాజిక సేవా కార్యకర్త కే.చిన్న, తదితరులు పాల్గొన్నారు.



# సౌకర్యాలకు నోచుకోని రాగన్న పల్లె జగనన్న లేఔట్

(మొదటిపేజీ తరువాయి)



కాలనీ అని బోర్డులు పెట్టి సౌకర్యాలు కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించారు. ఫలితంగా ఈ జగనన్న కాలనీలు జగనన్న గుహలుగా మారిపోయే పరిస్థితి నెలకొంది. అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్న ఈ కాలనీ పరిస్థితిపై నివాసం ఉంటున్న కొంతమంది ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్లకు ఇరువైపులా ముళ్ళ కంపలు పెరిగిపోయి విషసర్పాలకు నిలయాలుగా మారిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. త్రాగునీరు వసతి లేకపోవడంతో ప్రజలు డబ్బులు వెచ్చించి నీళ్లను కొనుగోలు చేసి జీవనం సాగించే పరిస్థితి ఉంది. ఇంటి ముందు నీటిని నిల్వ ఉంచుకునే డ్రమ్ములను సైతం దొంగలు దోచుకెళ్ళిపోతుండడంతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. కరెంట్ మీటర్లు, వైర్లు, గృహాలకమర్చిన విలువైన వస్తువులను



దొంగలు దోచుకుంటున్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిన ఈ జగనన్న కాలనీ ప్రస్తుత పాలకుల ఆదరణకు నోచుకోక పోతుందా అన్న చిరు ఆశతో ప్రజలు ఎదురు చూస్తున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయినా తమకు న్యాయం జరుగుతుందేమోనని ప్రజల ఆశగా ఎదురుచూస్తున్నారు. కనీసం త్రాగునీరు కల్పించ లేకుంటే ఎలా జీవించాలి అంటూ అక్కడ నివాసం ఉంటున్న వారు ప్రశ్నిస్తున్నారు. పేరుకు రాగన్న పల్లె జగనన్న లేఔట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నప్పటికీ అధికారులు ఈ ప్రాంతంలో ఉన్న మౌలిక వసతులపై ఎలాంటి చర్య తీసుకోకపోవడం విచారకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ నియోజకవర్గంలో.. అగ్రవర్ణాల పెత్తనమా..!

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే మంచి మెజర్టీతో గెలుపొందిన సంగతి తెలిసిందే. ఈమె గెలుపునకు ఆమె తండ్రి రాజకీయ చాణక్యుడు అందరి మన్ననలు పొంది ఒక సారి పార్లమెంట్ సభ్యులుగా. ఒక సారి ఎమ్మెల్యే గా గెలిచి దళితులకు పెద్ద దిక్కుగా ఉంటూ పార్టీ ఏదైనా సరే నాకు నావాళ్ళు నాకు కావాలనే ఒకే ఒకడు. ఆయనే నెలవల సుబ్రమణ్యం ఆయన సపోర్టుతో ఆమె గెలుపు సులభతరం అయింది. అయితే సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరది అన్న సామితగా ఈ మూడు నియోజక వర్గాల్లో అగ్రవర్ణాల పెత్తనం రోజు రోజుకి పెరిగిపోయింది. ఎక్కడ ఏ సందులో చూసిన. ప్రభుత్వ కార్యాలయా ల్లో అగ్రవర్ణాల నాయుకులు చెప్పిందే చేయాలి అంటూ వారి అనుచరుల హుకుం జారీచేస్తుండంతో నియోజక వర్గ ప్రజలు తర్జున భర్జున పడుతున్నారు. ఏ కార్యాలయంలో చూసిన ఇవే మాటలు, గెలిచి ప్రజలకు పరిపాలన అందించాలన్న మహిళా ఎమ్మెల్యే. ఆ ఇద్దరి ఎమ్మెల్యేలకు అడ్డు తగులుతున్నారు. ముఖ్యంగా సత్యవేడు ఎమ్మెల్యే పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది అక్కడ ఏకంగా ఇన్ చార్జీ కోసం ఆయనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వీరిని రాజకీయంగా దెబ్బకోడుతూ పెత్తనం మాది మేము చెప్పిన వాళ్ళకే సంపద సృష్టించాలి అంటూ హుకుం జారీచేస్తున్నారు. చెట్టు పేరు చెప్పి. మట్టి, గ్రావెల్, ఇసుక, మద్యం. వ్యాపారాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది.ఎమ్మెల్యే టికిట్ కోసం. అగ్రవర్ణాల చుట్టూ తిరిగి టికెట్ వచ్చిన తరువాత గెలుపు కోసం ఉన్న ఆస్తులు ను తెగనమ్మి నాయకుల చేతులో పెట్టాలి .లేక పోతే పక్క పార్టీలతో చేతులు కలిపి ఇచ్చిన సొమ్మును దాచుకోవటం కొంత మంది అగ్ర కులాలకు అలవాటే తీరా గెలిచిన తరువాత పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెత్తనం కోసం, పదవుల కోసం పోటీ పడుతున్నారు . ఎన్నికల ముందు నా సంగతి చెప్పండి నా ఖర్చుకు నగదు ఏర్పాటు చేయండి అని నిర్భయంగా అడుగే వారు కొందరు. మరి కొందరు పార్టీ కోసం ఖర్చు చేసే వాళ్ళు. ఇంకొందరు మూడవ రకం ప్రజాదరణ లేక పోయినా పార్టీ మాది అంటూ ఆ పది రోజులు హంగామ చేసి అంతా నా వల్లె పార్టీ గెలిచింది. నేనే రాష్ట్ర నాయుకుడిని అంటూ నాయుకులను, కార్యకర్తలను ఒకవర్గంగా ఏర్పరుచు కొని మీరంతా నా వెంటే ఉండాలని హెచ్చరికలు చేశారు. ఆఖరికి కోట్లు ఖర్చు పెట్టి గెలిచిన తాలూకా లో ఎవరైనా కాస్త పైసలు తీసుకొంటే మాత్రం కొండెక్కి కోడి కూస్తున్నట్లు అందరికీ టామ్ టామ్ చేస్తారు. అగ్ర వర్గాలు చేస్తే సంసారం. అదే దళితులు చేస్తే మాత్రం వ్యభిచారం. మారాలి ఇక నైనా దళిత ఎమ్మేల్యేలు.తమ కు ప్రజలు కర్పించిన అధికారంతో తమ పరిపాలన సాగించి ప్రజలకు కావలసిన భరోస కల్పించాలని నియోజిక వర్గంలోని సొంత పార్టీకి చెందిన క్రింది స్థాయి నాయకులు. కార్యకర్తలు కోరుకొంటున్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో మదర్ థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థినికి జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గత జనవరిలో నిర్వహించిన జేఈఈ - మెయిన్స్ లో సెలక్షన్ 1 పరీక్షలలో పలమనేరు మదర్ తెరిసా జూనియర్ కళాశాల సెకండ్ ఇంటర్ జి సాయి బృందా అనే విద్యార్థిని98.01 శాతం మార్కులు సాధించి జిల్లాలోనే నెంబర్ వన్ గా నిలిచిందని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సాయి బృందా అనే విద్యార్థినినీ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి,అధ్యాపక బృందం విద్యార్థినికి అభినందనలు తెలిపారు. అలాంటి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించడం కొరకు 10 వేలు రూపాయలు నగదు బహుమతిని కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు విద్యార్థినికి అందించారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినితో పాటు కారకులైన దానికి కారకులైన ప్రిన్సిపాల్ దివాకర్



రెడ్డి, అధ్యాపకులను కరస్పాండెంట్ అభినందించారు.

## అంగన్వాడీ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పోషణ్ బీ పడాయి బీ కార్యక్రమంను నాయుడుపేట ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సిడిపిఓ ఉమామహేశ్వరీ ఆధ్వర్యంలో మండలంలోని పెళ్ళకూరు ప్రాథమిక పాఠశాల నందు మండలంలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తల కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు నాణ్యమైన విద్య, ఆట పాటలతో కూడిన విద్యను అందించి వారి ద్వారా 0-6 సంవత్సరాల పిల్లలకు నాణ్యమైన భోదన విద్య వారికీ అందించాలని ఉద్దేశ్యంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపెర్వైసర్ సాయి లక్ష్మి, మండల విద్యా శాఖ అధికారి మించల శంకరయ్య పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి స్నేహ హస్తం అందించండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ నెంబర్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ గురువారం తిరుపతి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లును కలిసి శాలువాతో అందజే శారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు న్యాయపరమైన చట్టపర మైన ఆకాంక్షలు సాధనకు జిల్లా కమిటీ మెంబర్గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. తద్వారా వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసి వారి మన్ననలు పొందాలని కలెక్టర్ కోరారు. డాక్టర్ అబ్దుల్ కలాం చారిటబుల్ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేయడం జరిగిందని, తద్వారా గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి, క్రీడా పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్‌తో పాటు అబ్దుల్ కలాం చారిటబుల్ కార్యదర్శి గోవింద నాయక్, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దొగ్గోలు సురేంద్రబాబు, ఘట్టం మధుసూదన్, పోలయ్య గౌడ్ పాల్గొన్నారు.



## నేడు సర్వసభ్య సమావేశం



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మనోహర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహిం చనున్న సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ బీ పడాయి భీ పై వాకాడులో ఎస్ఏఎల్‌సిఎఫ్ హై స్కూల్ నందు కోట ప్రాజెక్టు సిడిపిఓ ముని కుమారి ఆధ్వర్యం లో అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణతరగతులు కార్యక్రమ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ బుజ్జమ్మ మాట్లాడుతూ మండల పరిధిలో ని అన్ని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పోషణపై తల్లిదండ్రులకు అవగా హన కల్పించడం, విద్యార్థులకు ఆటలు, పాటలు నేర్పించడం వంటి వాటిపై మూడు రోజు లు శిక్షణ ఇస్తామని నేర్చుకున్న శిక్షణను కేంద్రాల్లోని విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పి ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.



## స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన పక్షోత్సవాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలు చివర రోజు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు భాస్కరపేట, సాలిపేట, శ్రీరామనగర్ కాలనికి సంబందించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిపి అగ్రహారం, మున్సిపల్ ఉన్నత పాఠశాల భాస్కరపేటబీ మున్సిపల్ ఉన్నత పాఠశాల బాబు అగ్రహారంలో కుష్టువ్యాధి అవగా హన సదస్సులు జరిపారు. మూడు పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, వారిబృందం విద్యా ర్థులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్ యన్.జోబు మాట్లాడుతు కుష్టు వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించి మందులు వాడితే వ్యాదిని అంగవైకల్యం రాకుండ నివారించవచ్చని, యండిటి. మందులతో కుష్టు వ్యాధి పూర్తిగా నయమౌతుందని ఈమందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇస్తారని 2029 నాటికి కుష్టు రహిత దేశంగా మన దేశాన్ని చేయాడంలో మనవంతులో ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.



## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పొయ్య, రౌతుసూరమాల సచివాలయాల పరిధిలో స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిం చారు. స్విమ్స్ సిబ్బంది క్యాన్సర్ వ్యాధిపై చిత్రపటాల ద్వారా గ్రామస్తు లకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సు ల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బీపీ, షుగర్ పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లహరిణి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్యభాను, డాక్టర్ హరిత, వైసీపీ నేత వాసుదేవనాయుడు, సర్పంచులు కె.సక్కుబాయమ్మ, మాధవి, పావని రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు డి.మురళి, మణి, జ్ఞానప్రకాష్, స్థానిక నాయకులు ప్రసాద్ నాయుడు, పీహెచ్ఎన్ సంపూర్ణ, సూపర్వైజర్లు ఎన్.ధనమ్మ, నాగేంద్ర బాబు, ఎంఎల్‌హెచ్‌పిలు శిరీష, పద్మావతి, ఏఎన్ఎంలు బుజ్జమ్మ, నాగరాజమ్మ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో 104 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వినయ్ తెలిపారు. ఆయన గురువారం పెద్దగొట్టిగల్లు గ్రామ పంచాయతీలోని మేకల వారి పల్లె, కొండారెడ్డి గారి పల్లె, శ్రీనాథ పురం కాలనీ, మిట్టమీద పల్లె, బోనం వారి పల్లె గ్రామాల్లో 104 సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచిత వైద్య పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం 104 వాహనాల ద్వారా వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా పరీక్షలు చేసి, మందులను ఇస్తామని అన్నారు. క్రమం తప్పకుండా బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలను ప్రతి ఒక్కరు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీవిద్య, డీఈవో సూర్య, ఆశ కార్యకర్త యశోద తదితరులు పాల్గొన్నారు.



## పోషక విలువలపై విస్తృతంగా అవగాహన

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భి పడాయి భి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేటి నుండి 15వ తేదీ వరకు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భి పడాయి భి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో గూడూరు పట్టణంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ షేక్ మెహబూబి మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు మంచి పోషక విలువలు కలిగించే ఆహార పదార్థాలను అందజేయడంతో పాటు వారిలో అవగాహన పెంపొందించాలని ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. అంగన్వాడి సిబ్బంది బాలింతలో మరియు గర్భవతులకు అవగాహన పెంపొందించడంతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా పోషక విలువలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాంచన ఉపాధ్యాయు లు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షు రాలు, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రోహిణి సూచించారు గూడూరు పట్టణంలోని సాయిబాబా మందిరంలో లక్ష్మీశంకర్ ఆయుర్వేద ఆసుపత్రి 4వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ఆయుర్వేద చికిత్స ద్వారా అతి తక్కువ సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంది కనుక ప్రజలు ఆయుర్వేద చికిత్స పట్ల చూస్తున్నారన్నారు. ఈ మెడికల్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్ శంకర్ ఎంతో అనుభవం కలిగిన వారిని తాను స్వయంగా తెలుసుకున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకొని మందులను ఉచితంగా అందుకున్నారు.



## ప్రజా భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ

### రహదారి భద్రతపై టిఎంఆర్ విద్యార్థులతో అవగాహనా ర్యాలీ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమా దాల నియంత్రణ సాధ్యమని చిట్టమూరు మండలం కొత్తగుంటలోని టిఎంఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రహదారి భద్రతపై టిఎంఆర్ విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టి, స్థానిక పోలీసులతో కలసి మండల కేంద్రానికి కూడలి ప్రాంతమైన కొత్తగుంటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, యువ కులు ప్రాణాలు రక్షించుకోవాల ని నినాదాలు చేశారు. స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య సూచనల మేరకు ఏఎస్ఐ నాగేశ్వరరావు, పోలీసు సిబ్బం ది విద్యార్థులతో కొత్తగుంట కూడలిలో మానవహారంగా ఏర్పడి హెల్మెట్ వాడకం, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలలో ఏ ఒక్కరూ విలువైన ప్రాణాలు కోల్పోకూడదన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అందుకే అందరికీ అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్ కళాశాల డైరెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ రహంతుల్లా, మేనేజర్ ఆశా శ్రీనివాసులు, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









## పరిశ్రమల ప్రతినిధులతో సమీక్షించిన కలెక్టర్

**తిరుపతితబ్యూరో, మేజర్‌న్యూస్:** మీనాక్షి కంపెనీ (వేదాంత పవర్), సింహపురి జిందాల్ కంపెనీ, నవయుగ కంపెనీ, వారితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సమన్వయ సమావేశం నిర్వహించి సదరు పరిశ్రమలకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలపై దిశా నిర్దేశం చేశారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నందు మీనాక్షి కంపెనీ (వేదాంత పవర్), సింహపురి జిందాల్ కంపెనీ వారికి నవయుగ కంపెనీ రహదారి అంశాలు, తదితర అంశాలపై సదరు పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులతో, జడ్‌ఎం ఏపీఐఐసీ నెల్లూరు శివకుమార్‌తో సమన్వయ సమావేశం నిర్వహించి సంబంధిత మ్యాప్‌లను పరిశీలించి, ఎన్హెచ్ఎఐ నెల్లూరు వారితో పలు అంశాలపై చర్చించి పరిశ్రమలకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు.

## జిల్లాలో మాతా శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### - జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో మాతా శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ద చూపాలని, టీనేజి ప్రెగ్నెన్సీ వలన కలిగే ఆరోగ్య సమస్యలు గురించి అవగాహన కల్పించాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ మాతా శిశు మరణాలపై జిల్లా వైద్యా శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్, కమీటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మాతా శిశు మరణాల పట్ల వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఏ తల్లి కూడా జన్మనిస్తూ మరణించకూడదని తెలిపారు. బాల్య వివాహాల వలన టీనేజి ప్రెగ్నెన్సీ సమయంలో కలిగే ఆరోగ్య సమస్యలు గురించి ఆశ వర్కర్లు ఏ.ఎన్.ఎం.లు మహిళా పోలీసులు, శిశు సంక్షేమ శాఖా సిబ్బంది అవగాహన కల్పించాలి అని అన్నారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి పోహకారం లోపం లేకుండా చూడాలని, ఆశ వర్కు, ఏఎన్ఎంలు , వైద్య అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికిప్పుడు వారు ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ప్రసూతి సమయం లో జాగ్రత్తలు తెలుసుకోవాలని తెలిపారు. ప్రతి హై రిస్క్




కేసులు పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి సాదారణ ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యాదికారులను సూచించారు. అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రులలో సాదారణ ప్రసవాల శాతం పెంచాలని అవసరం అయితే తప్ప సిజేరియన్ ఆపరేషన్ లు చేయరాదన్నారు. హైరిస్కు కేసులు వచ్చినప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యం అందేలా చూడాలన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాలు పై ఏమైనా తప్పిదాలు ఉన్నట్లు తెలిసిన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ డా. శాంత కుమారి, మెటర్నిటీ హాస్పిటల్ సూపర్నెంట్ డా.పార్ధ సారథి, డి సి హెచ్ ఎస్ డా. ఆనంద మూర్తి, డా. ప్రసన్న ఠాకూర్, డా.విజయ భాస్కర్, ఆశ వర్కర్లు, ఎ ఎన్ ఎంలు, తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ మేయర్‌కు సన్మానం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన ఆర్‌సి మునికృష్ణని 35 డివిజన్ కార్యాలయంలో గురువారం సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ శ్రీధర్, వెంకటేశ్వర స్వామి విగ్రహం ఇచ్చి ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో లోకేష్, హేమంత్, మునిబాబు, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో జల్ జీవన్ మిషన్ అమలు, జిల్లాలో తాగునీటి సరఫరాపై ఎంపీ గురుమూర్తి ప్రస్తావన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** లోక్‌సభలో ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర జల శక్తి శాఖా సహాయ మంత్రి వి.సోమన్న సమాధానం ఇచ్చారు. తిరుపతి జిల్లాలో జల్ జీవన్ మిషన్ అమలుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్‌లను అందించడ మే లక్ష్యంగా 2019 ఆగస్టులో ఈ పథకం ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్ర మం ప్రారంభ సమయానికి తిరుపతి జిల్లా లో కేవలం 2.40 లక్షల గ్రామీణ ఇళ్లకు (57.58%) తాగు నీటి కనెక్షన్లు ఉన్నాయన్నారు. గత అయిదేళ్లలో 1.76 లక్షల కొత్త కనెక్షన్లు అందించారని, ప్రస్తుతం 4.16 లక్షల ఇళ్లకు (99.82%) తాగునీటి కనెక్షన్లు అందించబడ్డాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాల వారీగా చూసినట్లయితే 1.19 లక్షల ఎస్సీ, 26 వేల ఎస్టీ కుటుంబాలకి త్రాగునీటి కనెక్షన్లు ఇప్పటి వరకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఓబిసిలకి సంబందించిన సమాచారం అందుబాటులో లేదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్న ప్రాంతాలలో కనెక్షన్ల కవరేజ్ గరించి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం తిరుపతి జిల్లాలో మొత్తం 4,018 హ్యాబిటేషన్లు ఉండగా వాటిలో 487 ఎస్టీ, 1,331 ఎస్సీ హ్యాబిటేషన్లగా గుర్తించబడ్డాయని పేర్కొన్నారు. వీటిలో 09.02.2025 నాటికి 485 'ఎస్టీ, 1,328 'ఎస్సీ హ్యాబిటేషన్లు పూర్తి స్థాయిలో కనెక్షన్లు అందించాయబడ్డాయని తెలిపారు. అలాగే తాగునీటి నిర్వహణలో గ్రామస్థాయి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు గ్రామ నీటి, పారిశుద్ధ్య కమిటీల ఏర్పాటు ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. తిరుపతి జిల్లాలోని 908 గ్రామాలలో 901 గ్రామాలకు గ్రామ నీటి, పారిశుద్ధ్య కమిటీ ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. ఇందులో 50% కమిటీ సభ్యులు మహిళలు కావడం గమనార్హమని అన్నారు. ఈ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాధాన్యం కల్పించామనీ తెలిపారు. ఈ పథకం ప్రారంబించే సమయానికి ఆంధ్రప్రదేశ్‌లో 30.74 లక్షల (32.18%) గ్రామీణ ఇళ్లకు మాత్రమే తాగునీటి కనెక్షన్లు అందుబాటులో ఉండగా, 2025 ఫిబ్రవరి 9 నాటికి ఈ సంఖ్య 70.46 లక్షల (73.76%)కు చేరిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామీణ ఇంటికి 55 లీటర్ల తాగునీరు రోజుకు అందించే లక్ష్యం కోసం జల్ జీవన్ మిషన్ వేగంగా పురోగమిస్తోందని ఈ లక్ష్య సాధన కోసం కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాంకేతిక సహాయం అందిస్తూనే ఉందని తెలియజేశారు.



## శ్రీవారి సేవలో

## తండేల్ మూవీ టీమ్

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తండేల్ చిత్ర బృందం సభ్యులు దర్శించుకున్నారు. గురువారం స్వామి వారి విఐపీ విరామ సమయంలో చిత్ర కథానాయకుడు నాగ చైతన్య, కథానాయకి సాయి పల్లవి, దర్శకుడు చందూ మొండేటి, చిత్ర నిర్మాతలు అల్లు అరవింద్, నాగ వంశీలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి, పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల దర్శకుడు చందూ ముండేటి మాట్లాడుతూ సినిమా ఘన విజయం సాధించాలని నిర్మాత నాగ వంశీ శ్రీవారిని కోరుకున్నారని తెలిపారు. సినిమా ఘనవిజయం సాధించడంతో చిత్ర సభ్యులంతా శ్రీవారి దర్శనార్థం వచ్చామని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన అవాంతరాలు వచ్చినా సినిమా భారీ విజయం సాధించడంలో శ్రీవారి ఆశీస్సులు ఉన్నాయని తెలిపారు.





## ఫారెస్ట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక పరిధిలో ఫారెస్ట్ రోడ్డులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ గురువారం పరిశీలించారు. పివికేన్ కళాశాల వద్ద జరుగుతున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్డు నిర్మాణంలో మార్గదర్శకాలు పాటించాలని, నాణ్యతా ప్రమాణాలు నిర్దేశించిన మేర ఉండాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల సమయంలో అధికారుల పర్యవేక్షణ చక్కగా ఉండాలన్నారు. నగరపాలక పరిధిలో చిత్తూరు – వేలూరు రోడ్డులో బీసీ భవన్ నుండి మ్యాంగో భవన్ వరకు రూ.కోటి వ్యయంతో ఫారెస్ట్ రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పనులను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏఈ లోకేష్ ఉన్నారు. గురువారం ఉదయం కమిషనర్ నగరంలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. సిద్ధార్థ నగర్ వద్ద మురుగునీటి కాలువను పరిశీలించి, పైప్లైన్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పలువార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లోకానాధం పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి... ఏజెన్సీల రద్దు చేయాలి

### - కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఆప్కాస్ కంటే మెరుగైన వ్యవస్థను తీసుకురావాలని ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ను అయ్యా ప్రభుత్వ సంస్థలకు స్వాగతిస్తున్నామని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని ఏజెన్సీలను రద్దు చేయాలని మినిమం టైం స్కేల్ ఎమ్ టి ఎస్ అమలు చేయాలని, కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని కోటమే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని తిరుపతి జిల్లా కాంట్రాక్టర్స్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలియజేశారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా, జిల్లా పర్యటనలో భాగంగా గురువారం నాయుడుపేటలోని మండలంలోని పలు ప్రభుత్వ రంగ సంస్థలను జిల్లా ప్రధాన కార్యదర్శి పనబాక హేమంత్ సందర్శించారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి ఆ సంస్థ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ ని జేఏసీ మద్దతు కోరారు.అధికారులకు అసోసియేషన్ క్యాలెండర్ అందజేసి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి తగు న్యాయం జరిగేలా వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలని ఆయనను కోరారు.కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను స్వీకరించి పరిష్కరిస్తామని తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీద కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఏజెన్సీ రద్దు చేసి ఏజెన్సీలో ఉన్న వారిని కూడా ఆప్కాసులో కలుపుతారని, ఆప్కాసులో ఉన్న వారికి మినిమం టైమ్స్ కి అమలు చేస్తారని ఉద్యోగ భద్రత కల్పిస్తారని ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో , గతవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఆప్కాసు ఎత్తేయాలని, ఏజెన్సీల ద్వారా రిక్రూట్మెంట్ చేయాలని మంత్రి మండలి తీసుకున్నట్టు వస్తున్న వార్తల వలన రాష్ట్రంలో ఉన్నటువంటి ఆప్కాసు సిబ్బంది మరియు ఏజెన్సీలో ఉన్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళనలో ఉన్నారని, ఒకవేళ ప్రభుత్వం ఆప్కాసును ఎత్తివేయాలని నిర్ణయం తీసుకుంటే, అంతకంటే మెరుగైన వ్యవస్థను తీసుకువచ్చి,ఉద్యోగ భద్రత కల్పించి, మినిమం టైం స్కేల్ ఎంటిఎస్ అమలు చేయాలని, ఆప్కాసు ఏజెన్సీ లో ఉన్నటువంటి సిబ్బందిని ఆయా ప్రభుత్వ సంస్థలకే అప్పగించాలని అలాంటి ప్రభుత్వ నిర్ణయం తమ యూనియన్ స్వాగతిస్తుందని, ఈ కూటమి ప్రభుత్వం కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందికి తగు న్యాయం చేస్తుందని ఎంతో ఆశతో ఉన్నారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కోశాధికారి కోట్లపూడి జయ శేఖర్ నాయకులు దేసయ్య, డోలా రత్నం, శ్యామ్,సాయి,సురేష్,రాజేష్ మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలు వెంటనే పరిశీలించి పరిష్కారం చూపాలి

## - కలెక్టర్ సుమిత్‌కుమార్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి,కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కుప్పం నియోజకవర్గం పరిధిలోని కుప్పం,గుడుపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాలకు సంబంధించి కుప్పం యం పి డి ఓ కార్యాలయము సమావేశం హాల్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భూసమస్యలు,ఆరోగ్య సమస్య, పెన్షన్ కు సంబంధించి కుప్పం,రామకుప్పం, గుడుపల్లి శాంతిపురం మండలాలకు చెందిన అర్జీదారులు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ కు అర్జీదారులు అర్జీలను అందజేశారు.

**అందులో కొన్ని అర్జీల సమస్యల వివరాలు :** కుప్పం మండలం, కమతమూరు పంచాయతీ, గుండ్ల పల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం, తులసి. శాంతిపురం మండలం, నల్లరాళ్ల పల్లి రెవెన్యూ లెక్క దాఖల సర్వే నెం.26/4 నందు.2.40 సెంట్లు మరియు 25/1 నందు 1.10 సెంట్లు భూమి మా తాతగారికి చెందినది. వీరికి ముగ్గురు కుమారులు సమానంగా భూమిని పంచుకోవడం జరిగింది.అయితే అందులో ఒకరు సుబ్రహ్మణ్యం కు సంబంధించిన 1 బి, అడంగల్ నందు పేరు మార్పు చేసుకొని యున్నారని దయచేసి సుబ్రహ్మణ్యం పేరుకు 1 బి మార్పు చేసి ఇవ్వవలసినదిగా కోరుతూ అర్జీని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. రామకుప్పం మండలం, మణీంద్రం పంచాయతీ, అత్తికుప్పం గ్రామానికి చెందిన బి.శ్రీనివాసులు గౌడు,అత్తికుప్పం రెవెన్యూ గ్రామ దాఖల సర్వే నెం.2015 నందు 0.35 సెంట్లు సెటిల్మెంటు భూమిని మా పూర్వీకుల నుండి వ్యవసాయ సాగు చేసుకుంటున్నాము. మా తండ్రి గారు మరణించిన తర్వాత ఆ భూమిని నా పేరు పై ఆన్ లైన్ చేసుకోవడం జరిగింది,రీ సర్వే నందు సర్వే నెం.2015 నందు 0.35 సెంట్లు బదులుగా 0.30 సెంట్లు గా ఆన్ లైన్ లో నమోదు అయిందని,నా పై దయవుంచి సర్వే చేసి నాకు 0.35 సెంట్లు గుర్తించి ఆన్ లైన్ లో నమోదు చేయించాలని కోరుతూ అర్జీని జిల్లా జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. గుడుపల్లి మండలం, గుత్తర్లపల్లి గ్రామానికి చెందిన బి.సరసమ్మ నానే మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నానని, నాకు ఎవ్వరు లేరని,నాకు ప్రభుత్వం నుండి పింఛన్ వస్తుందని, మోకాళ్ళ కు ఆపరేషన్ చేయించుకొనుటకు ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరుతూ అర్జీని కలెక్టర్ కు అందజేశారు. కుప్పం మండలం,వి.మిట్టపల్లి గ్రామానికి చెందిన



చక్రవర్తి గత రెండు సంవత్సరాల క్రితం వ్యవసాయం చేసుకొనే సందర్భంగా వరి కొట్టే మిషన్ లో కుడి చెయ్యి తగులుకొని పూర్తిగా కుడి చెయ్యి కట్ అయిపోయిందని. నా పై దయవుంచి నాకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీని జిల్లా కలెక్టర్ కి అర్జీలు అందజేశారు. సమస్యల అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అర్జీదారుల కు కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు. డాక్టర్ సురేష్. నాలుగు మండలాల తాసిల్దారులు. ఎంపీడీవోలు. ఇతర శాఖ అధికారులు , నాయకులు, రామకుప్పం, శాంతిపురం మాజీ మార్కెట్ చైర్మన్ సత్యేంద్ర, మాజీ జెడ్పిటిసి రాజకుమార్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, ఆనందరెడ్డి, సర్పంచ్ విజయరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు పాల్గొన్నారు.

# వలస కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## - కువైట్ రాయబారికి తిరుపతి ఎంపీ గురుమూర్తి వినతి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని వలస కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, వైసీపీ రాజ్యసభ ఎంపీ మేడా రఘునాథ రెడ్డి కువైట్ రాయబారిని కలిసి విన్నవించారు. అంతకు ముందు, ఇదే సమస్యపై భారతదేశ విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌కు ఎంపీ గురుమూర్తి లేఖ రాశారు. కువైట్‌లో పనిచేస్తున్న భారతీయ కార్మికులు, ముఖ్యంగా రాయలసీమ జిల్లాలకు చెందిన కార్మికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నట్టు ఆయనకి వివరించారు. ముఖ్యంగా కఫాలా వ్యవస్థ వలస కార్మికుడి వీసా, హోదా పూర్తిగా ఉద్యోగం ఇచ్చే వారి (కఫీల్) చేతిలో ఉంటుందని ఇది అదనుగా కార్మికుల పాస్పోర్ట్ స్వాధీనం చేసుకొని వారిని శారీరకంగా, మానసికంగా వేధించడం, ఒప్పందం ప్రకారం జీతాలని అందించక పోవడం, జీతాల చెల్లింపులో జాప్యం చేయడం, సరైన మౌళిక సదుపాయాల కొరతతో అనారోగ్యం పాలవుతున్న వారికి సరైన వైద్య సధుపాయాలు అందుబాటులో లేక పోవడం వంటి విషయాలను ఆయనకి వివరించారు. అలాగే కఫీల్ అనుమతి లేకుండా ఉద్యోగం మార్చుకోవడం, దేశం విడిచి వెళ్లడం లేదా వీసా రెన్యూవల్ చేయడం అసాధ్యమని ఈ నిబంధనల మూలం గా కార్మికులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని కువైట్ రాయబారికి వివరించారు. ఈ నేపథ్యంలో, వారి హక్కులను పరిరక్షించేందుకు, సంక్షేమాన్ని కాపాడేందుకు, సమస్యల పరిష్కారానికి కువైట్ లో కార్మిక చట్టాల అమలులో మరింత జాగ్రత్తలు తీసుకోవడం, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం అన్నారు. మానవతా దృక్పథంతో కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని తక్షణ చర్యలు తీసుకోవాలని కువైట్ రాయబారి, అలాగే భారత విదేశాంగ శాఖకు విజ్ఞప్తి చేశారు.

# శివయ్య బ్రహ్మోత్సవాలకు రావాలని కలెక్టర్, జేసీలకు ఈఓ ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 21 నుండి మార్చి 6 వతేదీ వరకు జరుగుతాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.



# సమష్టి గా మండలాన్ని అభివృద్ధి చేసుకుంటాం

## - ఎమ్మెల్యే ఆదిమూలం పిలుపు

**సత్యవేడు మేజర్ న్యూస్:** అందరు కలిసి పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు.గురువారం పిచ్చాటూరు ఎంపిడిఓ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ హెచ్ రేఖ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సభలో సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మండలం గతంలో సమితీగా ఉండేదని, ఇక్కడ అధ్యక్షులుగా పనిచేసిన ఐదు మంది ప్రజా ప్రతినిధులు రాష్ట్ర స్థాయిలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా ఎదిగారన్నారు.అంతటి ప్రాధాన్యత ఉన్న మండలాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేసుకుందామని కోరారు.ఇప్పటికే ఇక్కడి అరణియార్ ప్రాజెక్టులో గత ఆరేళ్లుగా ప్రతి ఏటా సుమారు 10 లక్షలు చొప్పున చేప పిల్లలు నా చేతులు మీదుగా వదలడం, తద్వారా మత్స్యకార్మికుల అభ్యున్నతికి కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. అరణియార్ ఆధునీకీకరణకు రూ.35 కోట్లు జైకా పనులు నత్తనడకన జరగడం పై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరితగతిన పనులు చేపట్టాలని కోరామన్నారు. అలాగే అరణియార్ పర్యాటక అభివృద్ధి పనులు కోసం తుడా నిధులు రూ.1.85 కోట్లు మంజూరు చేసి పనులు జరుగుతోందన్నారు.రేషన్ కార్డు, ఇంటి పట్టా లేని వారు, ఇళ్ళు లేని లబ్ధిదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ మంజూరు చేసే భాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అలాగే నియోజకవర్గంలో ఎక్కడ శాంతి భద్రతలు సమస్య తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేఖ, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, తహశీల్దారు జయరామ్ తదితరులు పాల్గొన్నారు.




# ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 వేడుకలు నిర్వహించిన అధికార బృందాన్ని అభినందించిన సీఎం

- ఇటీవల నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ సంబంధిత ఆల్బమ్ బుక్ ను విడుదల చేసిన సీఎం.. పుస్తకం అద్భుతంగా రూపొందించారని కితాబు..
- ముఖ్యమంత్రి స్ఫూర్తితో వారి నిర్దేశనం మేరకు తిరుపతి జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాం
- కలెక్టర్ జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను నిర్వహించి విజయవంతం చేసిన పర్యాటక శాఖను, అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి అభినందించారని కలెక్టర్ జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. గురువారం పర్యాటక రంగంపై వెలగపూడి సచివాలయం మొదటి అంతస్తులో సమీక్షించిన ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో అట్టహాసంగా ఘనంగా నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ ఆల్బమ్ పుస్తకాన్ని విడుదల చేశారు. పుస్తకం అద్భుతంగా రూపొందించారని మంత్రి కందుల దుర్గేష్, అధికార బృందాన్ని సీఎం అభినందించారు. కలెక్టర్ జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ సారథ్యంలో పర్యాటక శాఖ జనవరి 18 నుండి 20 వరకు తిరుపతి జిల్లాలోని ఐదు ప్రాంతాల్లో సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభ, ముగింపు కార్యక్రమాలు, అటకానితిప్ప పక్షుల రక్షిత కేంద్రం నందు ఫ్లెమింగో పక్షుల వీక్షణ, నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం నందు ఫెలికాన్ పక్షులు, ఫ్లెమింగో తదితర విలక్షణ పక్షులు వీక్షణ, బీవీ పాలెం నందు బోటింగ్, శ్రీసిటీ నందు బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ వారి సౌజన్యంతో అటవీ శాఖ మరియు పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో సింపోజియం బయో డైవర్సిటీ, వెట్ ల్యాండ్ కన్సర్వేషన్ పై, శ్రీసిటీ కేంద్రంలోని పారిశ్రామిక వేత్తలతో పర్యావరణ పరిరక్షణ, పులికాట్ సంరక్షణ అంశాలపై నిర్వహించిన సి ఎస్ ఆర్ కాన్క్లేవ్ కార్యక్రమాలు ప్రజలను, ప్రకృతి ప్రేమికులను, విద్యార్థినీ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుని, జిల్లా యంత్రాంగం చేసిన పలు ఏర్పాట్లపై అందరి నుండి మన్ననలు పొందిన అంశం విదితమే. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 కార్యక్రమాన్ని అద్భుతంగా విజయవంతం చేసినందుకు అభినందించడం మరింత స్ఫూర్తినిచ్చిందని, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ వారి మార్గ నిర్దేశనం మేరకు మరిన్ని పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో చేపట్టి పర్యాటక హబ్‌గా తీర్చి దిద్దడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న పెద్దిరెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆరడి గుంట పంచాయతీ కురపల్లి గ్రామంలో మసమ్మ జాతరలో మాజీ మంత్రి పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మసమ్మ జాతరలో చల్లా బాబు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరడి గుంట పంచాయతీ కురపల్లి గ్రామంలో వెలసిన మసమ్మ గ్రామ దేవత జాతరలో గురువారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ అమ్మవారి కృపా కటాక్షాలు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాధవరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్, కోలాటం వెంకటరమణ, వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం భీమ గాని పల్లిమాజీ సర్పంచ్ రమణ, దేవరాజు కంగా నెల్లూరు వెంకటరమణ, మహదేవ, హరి, మహేంద్ర రాంపల్లి నాగులప్ప పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**మసమ్మ తల్లి దీవెనలందుకున్న జనసేన నేత :** మండల పరిధిలోని ఆరడి గుంట పంచాయతీ కురపల్లిలో జరిగే శ్రీ మసెమ్మ జాతరలో నియోజకవర్గ జనసేన నాయకుడుఎన్. వేణుగోపాల్ రెడ్డి గురువారం అమ్మవారిని దర్శించుకుని దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల ఊరుగా పేరుగాంచిన పుంగనూరు నలువైపులా శక్తి దేవతలుగా పేర్కొనబడే అమ్మవారి ఆలయాలు నెలకొని ఉండడం చాలా గొప్ప విశేషం అన్నారు. అమ్మవారికి చీర సారే కానుకలు అందించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి,నరేంద్ర రెడ్డి,నారాయణరెడ్డి, చిన్నా రాయల్ , నరేష్ రాయల్, చైతన్య రాయల్, చిన్న, ఎన్.వి.ఆర్ ట్రస్ట్ సభ్యులు, పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలతూరు సచివాలయ పరిధిలో డెంగు పాజిటివ్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అనూరు సచివాలయానికి సంబంధించిన ఆలతూరు గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసు రావడంతో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వైద్య అధికారి భువనేశ్వరి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు అక్కడ ప్రజలకు డెంగ్యూ,మలేరియా, విష జ్వరలపైన అవగాహన కార్యక్రమం ఏర్పరచడం జరిగినది, అలాగే ఆల్ హౌసెస్ కి ఇండోర్ స్ప్రేయింగ్ అనేది చేయడం జరిగినది. అలాగే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చెయ్యడం జరిగింది.

## కలెక్టర్‌ని కలిసిన జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజక వర్గంలో నీటి సమస్యలపై కలెక్టర్ సుమత్ కుమార్ దగ్గర చర్చించిన జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు తెలియజేశారు. ఇప్పటికే రూ.ఒక కోటి 80 లక్షలు జడ్పీనిధులు ఇవ్వడం జరి గింది. ఇంకా ఏమన్నా అవసరమైతే ఇచ్చి పరిష్కరిస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల జడ్పీ చైర్మన్ జి శ్రీనివాసులు, ఏ వాసు, జాయింట్ కలెక్టర్, కడా పిడి, శాంతిపురం జడ్పిటిసి శ్రీనివాసులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ పుణ్యక్షేత్ర యాత్ర విజయవంతం కావాలని ఆలయంలో పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు శ్రీయుత పవన్ కళ్యాణ్ పుణ్యక్షేత్ర యాత్ర దిగ్విజయంగా జరగాలని. కార్వేటి నగరంలో వెలసిన శ్రీమతి రుక్మిణి సమేత సత్యభామ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.మొక్కుబడి ప్రారంభించిన రాయల దక్షిణ కోస్తా జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు, జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్.

## కరపత్రాలు పంపిణీ



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** భారతీయ మద్దూర్ సంఘం 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిఎంఎస్ సాధించినటువంటి విజ యాలు తెలుపుతూ కరపత్రల ను గురువారం తిరుపతి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చరణ్ తేజ నీ కలిసి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు బి ఎం ఎస్ ద్వారా ఈ శ్రమ కార్డు గురించి తెలియపరచి కార్మికులకు కార్డు లు ఇప్పించి వలసిందిగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కన్స్ట్రక్షన్ మజ్దూర్ మహాసంగ్ ఉపాధ్యక్షులు సుబ్బారావు, జిల్లా ప్రెసిడెంట్ ఏం బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ స్వర్ణలత, టౌన్ సెక్రటరీ రవి, టీటీడీ కాంట్రాక్టర్ యూనియన్ శివ తదితరులు పాల్గొన్నారు.

# జన సమస్యల పై జననాయకుడు సరికొత్త ఆలోచన...

**గుడిపల్లి, మేజర్ న్యూస్ :** తన నియోజకవర్గ ప్రజలుకు మరింత దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో తన ప్రజల బాగోగులు వారి సమస్యలను అన్ని తానై పరిష్కరించాలనే ఉద్దేశంతో సరికొత్త రూపకల్పనలో ప్రజా సమస్యల ఫిర్యాదులకు జననాయకుడు అనే పేరుతో కుప్పం పార్టీ కార్యాలయంలో ఒక ప్రత్యేక విభాగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం ముద్దుబిడ్డ నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయించారు. గురువారం గుడిపల్లిలో తెలుగుదేశం సర్వసభ సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునీరత్నం మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివి ధంగా గుడిపల్లి మండలంలో సర్వసర సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే తన ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడును వచ్చే విధంగా కృషి చేస్తూ దూర దృష్టితో ఆలోచించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలిగే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మండల అధ్యక్షులు బాబు నాయుడు మాట్లాడుతూ తన సొంత ప్రజలకు మరింత దగ్గరగా ఉండాలని ఉద్దేశంతో కుప్పం ప్రాంత ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా కూడా నేరుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు అందే విధంగా జననాయకుడు అని కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అందుకోసం ప్రత్యేకంగా కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మాజీ ఏఎంసీ చైర్మన్, మండల



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భవాని చంద్రశేఖర్ మాట్లాడుతూ కుప్పం ప్రజలు చంద్రబాబునాయుడు గుండెకు దగ్గరగా ఉంటారని వారికి ఎటువంటి సమస్య వచ్చినా కూడా ఆయన వెంటనే ఆ సమస్యను పరిష్కరించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపే విధంగా చేస్తారని ఆ ఉద్దేశంతోనే జననాయకుడు అని సరికొత్త కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని అది కాకుండా ప్రతినెల ప్రజా సమస్యలపై నేరుగా జిల్లా అధికారులు కుప్పం ప్రాంతానికి వచ్చి కుప్పం ప్రజల సమస్యలను పరిష్కారం చూపించే విధంగా చొరవ చూపుతున్నారని ఇవన్నీ కూడా కేవలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కుప్పం ప్రాంత ముద్దుబిడ్డ నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మునిరాజు,మాజీ జడ్పిటిసి బెటప్ప నాయుడు, హేమాంబార్ గౌడ్, సర్పంచులు, ఎన్డీఏ కూటమి సభ్యులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నేటి విద్యార్థులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి అన్నారు. గురువారం చిత్తూరు పట్టణంలోని విజయం పాఠశాల 14వ వార్షికోత్సవ సంబరాలు ఇండిస్టియల్ ఎస్టేట్ వద్ద ఉన్న ఆర్.ఎల్.ఎన్. ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయం విద్యాసంస్థలు అదినేత డాక్టర్ ఎం.తేజోమూర్తి ఆకడమిక్ డైరెక్టర్ శైలజా మూర్తి, ముఖ్యఅతిదిగా సమగ్ర అభియాన్ జిల్లా అధికారి వెంకటరమణ, మండల విద్యాధికారి మోహన్ పాల్గొన్నారు. ఎంఈఓ వెంకటరమణ మాట్లాడుతూ పిల్లలందరూ అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకొని విద్యను కొనసాగించాలన్నారు. అలాగే ముఖ్య అతిథి కె.మోహన్ మాట్లాడుతూ పిల్లలందరూ విద్యను సక్రమ మైన మార్గంలో విద్య సంపాదించాలని తెలియజేశారు. పిల్లలందరూ. విద్యతో పాటుగా, క్రమశిక్షణను పొందాలంటే దానికి ప్రధాన పాత్రను ఉపాధ్యాయులతో పాటుగా తల్లిదండ్రులు కూడా వహించాలని విజ యం పాఠశాల అకడమిక్ డైరెక్టర్ శైలజాతేజోమూర్తి వెల్లడించారు. విజయం విద్యా సంస్థలు అధినేత ఎం.తేజోమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి మా విజయం పాఠశాల విలువలతో కూడిన విద్యను అందించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు మార్గద ర్శకంగా ఉంటుం దన్నారు. అనంతరం విద్యార్థులు గత సంవత్సరంలో గెలుపొందిన పలితాలను బట్టి వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'శివపురాణం' ఘట్టం, సాంస్కృతిక నృత్యాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ శ్రీదేవి విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.









## చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నుంచి వచ్చే ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి చేసుకోవచ్చు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పంచా యతీలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వచ్చే ఆదా యాన్ని పంచాయతీ అభివృద్ధికి చేసుకోవచ్చని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు అన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ, నగరి నియోజకవర్గ లో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ అధ్యక్షతన జరిగింది. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ ఇండ్ల వద్ద పొడి చెత్త పొడి చెత్త వేరు చేసి దానిని హరిత రాయబారి దగ్గర ఇచ్చి చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో చేరిస్తే వర్మి కంపోస్టు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ వర్మి కంపోస్టు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్యదర్శులకు సూచించారు. ప్రతి నెల 15 రోజులకు ఒకసారి త్రాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసుకోవాలన్నారు. చెత్త లేని గ్రామంగా ఉంచుకోవాలన్నారు. వచ్చిన పంచాయతీ కార్యదర్శులు అందరూ గ్రామంలో పర్యటించి పారిశు ద్ధ్యని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, డి ఎల్ పి ఓ పార్వతమ్మ, ఈవోపీఆర్డి నాగరత్నమ్మ లక్ష్మీపతి వివిధ మండలాలను వచ్చిన ఈవోపీఆర్డీలు పంచాయతీ కార్యదర్శులు హరిత రాయబారులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ సంతకాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూమికి ఫోర్జరీ సంతకాలు తయారు చేసి ఏకంగా ప్రభుత్వ భూమిని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య గురువారంతెలిపారు. మండలంలోని దిగువ పలాలు గ్రామానికి చెందిన బి నారాయణ రెడ్డి ఆళ్ల మడుగు లెక్క దాఖలాలో సర్వే నెంబరు 165లో 280 చదరపు గజాల స్థలాన్ని నారాయణరెడ్డి తన పేరున అనుభవ హక్కు పత్రాన్ని ఆళ్ల మడుగు విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి ల ఫోర్జరీ సంతకాలతో అనుభవం హక్కుపత్రాన్ని తయారు చేసుకున్నాడు. ఫోర్జరీ అనుభవ హక్కు పత్రంతో తన భార్య అయిన నాగమ్మపై కార్వేటి నగరం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేపించాడు. జరిగిన విషయంపై విఆర్ఓ హేమాద్రి, పంచాయతీ కార్యదర్శులు తన సంతకాలు ఫోర్జరీ అయ్యాయని, ఫోర్జరీకి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో, ఫిర్యాదు మేరకు నారాయణరెడ్డిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.



## ఘనంగా కోదండ రామస్వామి పేట ఉత్సవం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కూపు చంద్రపేట గ్రామంలో మాఘ పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ కోదండ రామస్వామి వారి పేట ఉత్సవం టిటిడి అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం స్వామివారు తిరుపతి లోని శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం నుండి మంగళ వాయిద్యాలు చెక్కభజనలు కోలాటాల నడుమ ఊరేగుతూ కూపుచంద్ర పేట గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దారి పొడుగున ఆయా గ్రామస్తులు స్వామివారికి మంగళ హారతులు పట్టారు. గ్రామానికి చేరుకున్న స్వామివారికి అర్చకులు పాలు పెరుగు వెన్న నెయ్యి తేనె వివిధ రకాల సుగంధ ద్రవ్యములతో స్నప్న తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన స్వామి వారికి గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సాయంత్రం స్వామివారికి ఉంజల సేవ అనంతరం గ్రామోత్సవం నిర్వహించి తిరిగి స్వామి వారు తిరుపతి కోదండ రామస్వామి వారి ఆలయానికి చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, డిప్టీవో నాగరత్న, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ప్రధాన అర్చకులు నందు స్వామి టీటీడీ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలు ఉచిత న్యాయ సలహాలు తీసుకోండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** న్యాయ వారోత్స వాల్లో భాగంగా పట్టణంలోని తుఫాన్ సెంటర్లో మానసిక వికలాంగులైన ఒక బాబుని గుర్తిం చడం జరిగింది. అతనికి సుమారు ఐదు సంవ త్సరములు పుట్టిన రెండో రోజు నుంచి అతనికి జ్వరం ఎక్కువై ఫిట్స్ వచ్చి మెదడు పనిచేయడం లేదు. ఆ విషయం తెలుసుకొని శ్రీకాళహస్తి జిల్లా జడ్జి ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చి బాబు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని దానికి సంబంధించిన సమాచారం కూడా జిల్లా జడ్జికి ఇవ్వడం జరుగుతుంది. అతనికి పెన్షన్ రావడం లేదు ఆ విషయాన్ని కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు గుమ్మల రాజేశ్వరరావు. గరికపాటి రమేష్ బాబు, శ్రీరామ్ ,కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటరీ, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాజు కాలువ ఆక్రమణలపై చర్యలు



**కుప్పం, మేజర్ న్యూస్:** రాజు కాల్వ పరిధిలో ఆక్రమణలు ఉంటే చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు.గురువారం కుప్పం మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలను మున్సి పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఉన్నారు. మున్సిపల్ పరిధిలోని వడ్డీ చెరువు నుంచి ప్రారంభమైన ఈ పరిశీలన పలు ప్రాంతాలలో పర్యటిస్తూ ఎక్కడైనా ఆక్రమణలు చోటుచేసుకున్నాయా అని క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. 19వ వార్డు నుండి పట్టణంలోని పలు ప్రాంతాలు సందర్శించిన అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రధానంగా రాజు కాలువ పరిధిలో ఇంటి నిర్మాణాలు, లేఅవుట్లలో కూడా కాలువ పరిధిలోని భూమిని ఆక్రమించి ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సహకరించాలని కోరారు. ఇంటి నిర్మాణాలు కాలువ ను వదిలేసి నిర్మాణాల చేపట్టుకోవాలన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో సర్వే అధికారులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు విలీన సభను జయప్రదం చేయాలి




**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** 1974 అక్టోబర్ 12న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పడిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు తన 50 ఏళ్ల అర్ధ శతాబ్ద ఉత్సవాలను ఘనంగా జరుపుకుంది. 2013లో రెండుగా చీలిన పిడిఎస్ యు, ప్రస్తుతం రెండు కార్య వర్గాలు నెల్లూరు నగరంలో ఈనెల 14న విలీన సభ నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని కోరుతూ శ్రీకాళహస్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దా పోస్టర్లు ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు డివిజన్ నాయకుడు. మణి మాట్లాడుతూ .. పిడిఎస్‌యు సంఘం చరిత్రలో ఇదిక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారు. నెల్లూరు నగరంలో 14న జరిగే పిడియస్ యు సంస్థల విలీన సభక విద్యావంతులు మేధావులు విద్యార్థులు యువత ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణి. ప్రశాంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసమంగాపురంలో వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం గురువారం వేడుకగా జరిగింది. ఫిబ్రవరి 18 నుండి 26వ తేదీ వరకు ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఉదయం 6.30 నుండి 10.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. కాగా తిరుపతికి చెందిన పరదాల మణి రెండు పరదాలు, రెండు కురాళాలను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, ఆలయ అర్చకులు నారాయణ చార్యులు, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, ఇతర అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ అభివృద్ధికి కృషి చేయండి - పార్టీ నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సరస్వతీ ఆడిటోరి యంలో భారతీయ జనతా పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ కార్యకర్తల సమావేశం బిజెపి నేత కోలా ఆనంద్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ బిజెపి నాయకుల సహకారంతో తాను తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనని తెలియజేశారు. తాను కూడా 24. 7 కోలా ఆనంద్ లాగ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈనెల 18 వ తేదీన తిరుపతిలో ఛక్రీ హొటల్ నందు నిర్వహించే మండల అధ్యక్షులు సమావేశానికి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ వస్తున్నారని ఆ సమావేశాన్ని జయప్రదం చేయడానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం బిజెపి నాయకులంతా కృషి చేయాలని కోరారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి కోసమే శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 294 పోలింగ్ బూత్ కమిటీలను మరియు 5 మండలాల కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని విజయపథంలో ముందుకు తీసుకుపోవాలని కోలా ఆనంద్ కార్య కర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ, జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఎస్వీ రమ ణ, బీడీ బాలాజీ, కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, తిరుమలశెట్టి నరేష్, బగీర్తి వెంకటేష్, గరికపాటి రమేష్, కునాటి నాగరాజు, సొట్ట సుకుమార్, చిలకా రంగయ్య, కుప్ప ప్రసాద్, ధర్మయ్య యాదవ్, మద్దు వాసు యాదవ్, అమర్నాథ్, రామ్ ఉమా సింగ్, ప్రజ్ఞశ్రీ,, జాన్ మధు కర్, శ్యామ్ చంద్ గెహ్లోట్, అన్నపూర్ణమ్మ, లింగాబట్టినా గోపాల్, కోనే టి అయ్యప్ప, మోదుగుల నాగరాజు, చెందు రాయల్, నాగ శేషు, రాజా రాయల్, భీమవరం నరేష్, కనపర్తి రవి తేజ రాయల్, బిందు కుమార్, డిల్లీ, సిద్ధూ, కండ్రిగ యాతీంద్ర రెడ్డి, మునివేలు, ముని రాజా, చంద్రయ్య, షణ్ముగం, నరేంద్ర, యుగంధర్, డిల్లీ కుమార్ రెడ్డి, చెంగల్రాయులు రెడ్డి, సుధాకర్, సజ్జలు హరీష్, భరత్ కుమార్ నాయు డు, పుచ్చకాయలు రమేష్, రవి అచ్చారి, పెంచల్ నాయుడు, నానీ, గిరిధర్ సాయి, చైతన్య, కుమార్, అబ్దుల్లా, శాద్విక్, నరేష్, శివా, రాఘవులు, నారాయణ, తిమ్మీళ్ల ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం



**తడ, మేజర్‌న్యూస్:** నవధాన్యాలు పచ్చి రొట్టె ఎరువుగా 32 రకాలు చెల్లి ఏపుగా పెరిగిన తర్వాత భూమిలో కలియ దున్నడం వల్ల భూమిలో సేంద్రీయ కర్బనం పెరిగి భూమి సారవంతంగా మారుతుందని తద్వారా రైతులు అధిక దిగుబడులు పొందవచ్చునని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ షబీనా, తిరుపతి జిల్లా ఎన్ పి ఎం షాప్ మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ రైతులకు తెలియజేశారు. గురువారం తడ మండలం మాంబట్టు రైతు సేవా కేంద్రం పరిధిలో వెండ్లురుపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసా వనరుల కేంద్రాన్ని ప్రారంభించారు ప్రకృతి వ్యవసాయావికీ అవసరమైన వివిధ రకాల కషాయాలు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచేందుకు ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని ప్రారంభించారు రబీ సీజన్ పూర్తయిన తర్వాత పచ్చి రొట్టె ఎరువుగా 32 రకాలు నవధాన్యాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా 25 వేల రూపాయలు లోన్ రూపంలో పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించారు. పొందిన లోన్ ద్వారా పిఎండిఎస్ విత్తనాలు నవధాన్యాలు కొనుగోలు చేసి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అందులో భాగంగా నవధాన్య విత్తనాలు సిద్ధం చేశారు ఒక ఎకరాకు 20 కేజీల చొప్పున 32 రకాల విత్తనాలు ఉండే విధంగా ఒక కిట్టు ను తయారు చేశారు అందులో జీలగులు, జనుములు, పిల్లి పెసర, పెసర, మినుములు ఉలవలు జొన్నలు ఆముదం మొక్కజొన్న పొద్దు తిరుగుడు ఎర్ర గోంగూర తెల్ల గోంగూర సజ్జలు చెట్టు చిక్కుడు అలసందలు నువ్వులు కందులు చిర్రాకు పాలకు మెంతాకు, సొర, బీర, కాకర, బెండ, తోటకూర, బీన్స్, రాగులు, తదితర ధాన్యాలతో ఒక కిట్టు 20 కేజీల చొప్పున 20 కిట్లు తయారుచేసి ఐదు మంది రైతుల చేత చెల్లించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట డివిజన్ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ షబీనా తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ వనరులు కేంద్రం మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ రమణ, సంజీవ్ రావ్ ఐ సి ఆర్ పి కిషోర్, ఐ సి ఆర్ పి చంద్రమోహన్ రైతులు పాల్గొన్నారు.

## గుండెపోటుకు ఉచిత వైద్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఎవరికైనా అకస్మాత్తుగా గుండె పోటు వస్తే వెంటనే శ్రీకాళహస్తి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళండి అక్కడ మీకు పది నిమిషాల్లో వైద్యం అందించి ప్రమాదం నుండి కాపాడు తామని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్స్ సూపర్నెంట్ విజ యలక్ష్మి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు 24 గంటలు ఏ సమ యం అయినా గుండెపోటు వచ్చిన వాళ్ళు కాపాడుతామని వెంటనే ఆసుపత్రికి వస్తే ఈసీజీ తీసి స్ట్రోక్ అని తెలిస్తే సుమారు 40 వేల రూపాయలు ధర గలిగిన ఇంజక్షన్‌ను ఉచితంగా వేసి ప్రమాదం నుండి కాపాడుతామని తెలిపారు.

## పంచాయతీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఇలుపూరు, మంగళం పాడు, దామానెల్లూరు, మంగానెల్లూరు, పంచాయితీలో కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జరుగుతున్న పలు షెడ్స్, తాగు నీరు, లాంటి అభివృద్ధి పనులను డివిజనల్ అధికారి సిహెచ్. రవీంద్ర బాబు గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన ఆయా పంచా యితీ కార్యదర్శులతో మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభు త్వం పంచాయితీలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా గ్రామాల్లో తాగునీరు, వీధి దీపాలు, సమస్య లేకుండా చూ డాలని కార్యదర్శులను ఆదేశించడం జరిగింది. పంచాయితీ ప్రెసి డింట్లుకు సహకరిస్తూ గ్రామాల అభివృద్ధి కి సహకరించాలని కోరారు.



## వైసిపి విజయమే లక్ష్యంగా పనిచేస్తాం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవ ర్గంలో వైసిపి విజయమే లక్ష్యం గా పనిచేస్తామని నూతనంగా నియమితులైన గంగాధర నెల్లూరు నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు అన్నారు. గురువారం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కృపా లక్ష్మిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆశీస్సులతో తమను మండల అధ్యక్షులుగా తిరిగి నియమించడంతో రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేయునట్లు కృపా లక్ష్మి తెలిపారు.

## పాత బస్టాండ్ సముదాయంలో ధర్నా, నిరసనలకు అనుమతి లేదు : డిఎస్పీ

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్థానిక పాత బస్టాండ్ సముదాయంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించ దలచిన షాపింగ్ మాల్ కు వ్యతిరేకంగా కొంతమంది అనధికార వ్యాపారస్తులు ధర్నా తోపాటు, నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వస్తున్న ప్రచారాల నేపథ్యంలో శుక్రవారం పాత బస్టాండ్ సముదాయంలో ఎలాంటి ధర్నా కార్యక్రమాలు నిర్వహించ రాదని డిఎస్పీ సాయినాథ్ పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ కొంతమంది పాత బస్టాండ్ సమీపంలోని వ్యాపారస్తులు పాత బస్టాండ్ సమీపంలోని అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు చూస్తున్నారని ఇందుకు సంబంధించి పోలీసు శాఖ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి పేర్కొన్నారు.

# ఘనంగా కోదండరామస్వామివారి పేటఉత్సవం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని కోదండ రామస్వామివారి పేట ఉత్సవం గురువారం ఘనంగా జరిగింది. మాఘపౌర్ణమి సందర్భంగా సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవ మూర్తులను కూపుచంద్రపేట గ్రామానికి ఊరేగింపుగా తీసుకెళ్లడం ఆనవాయితీ. ఉదయం 6 గంటలకు ఆలయం నుండి స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు ఊరేగింపు బయల్దేరింది. ఉదయం 8.30 గంటలకు తిరుపతికి 8 కిలోమీటర్ల దూరంలో గల కూపుచంద్రపేటకు చేరుకుంది. అక్కడ ఉదయం 10 నుండి 11.30గంటల వరకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు ఊంజల్ సేవ నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు అక్కడి నుండి బయల్దేరి రాత్రి 9 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ప్రతి సంవత్సరం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఉదయం, సాయంత్రం జరిగిన స్వామివారి ఊరేగింపులో టిటిడి హిందూధర్మ ప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ ముని శంకర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.













# వైభవంగా గోవిందరాజ స్వామివారి ప్రణయ కలహోత్సవం

**తిరుపతి బ్యురో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో గురువారం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 5 గంటలకు గోవిందరాజస్వామివారు పల్లకి ఎక్కి ఆలయ ప్రాంగణంలోని కుంభహారతి మండపం వద్దకు, అమ్మవార్లు చెరొక పల్లకిపై స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగారు పూలచెండ్లతో విహారయాత్రకు వెళ్లి వచ్చిన స్వామివారిని మూడుసార్లు తాడించారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయ పడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సహకార సంఘాల వ్యవస్థ బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు

**ప్రాథమిక సహకార పరపతి సంఘాల కంప్యూటరైజేషన్ ద్వారా రైతులకు త్వరలో విస్తృత సేవలు**

**ప్రతి రైతు ప్రాథమిక సహకార పరపతి సంఘాలలో సభ్యులుగా నమోదు కావాలి**

**కలెక్టర్ చైర్మన్ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల వ్యవస్థను బలోపేతం చేయడానికి పలు చర్యలు చేపడుతున్నాయని, ఈ 2025 సం. ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించబడిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు నెలవారీగా పలు కార్యక్రమాల ప్రణాళిక రూపొందించి వాటి అమలు ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి పలువురు రైతులు, మహిళలు, యువతను భాగస్వామ్యులను చేయాలని కలెక్టర్ చైర్మన్ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చైర్మన్ హోదాలో జెసి శుభం బన్సల్ తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ) ఏర్పాటుతో తొలి సమావేశం సంబంధిత సభ్యులతో నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో, ఈ సంవత్సరం థీమ్ కో ఆపరేటివ్స్ బిల్డ్ ఎ బెటర్ వరల్డ్ అని, సహకార సూత్రాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా నెలవారీ కార్యక్రమాలను సంవత్సరం మొత్తానికి రూపొందించి అమలుపరచడానికి నిర్దేశించిన నేపథ్యంలో పలు కార్యక్రమాలను పక్కాగా, విజయవంతంగా నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటుతో పలు సంవత్సరాలుగా సహకార సంఘాలు ప్రజాదరణ పొంది కొనసాగుతున్న గొప్ప చరిత్ర గల వ్యవస్థ అన్నారు. ఈ ప్రాథమిక సహకార పరపతి సంఘాలను టెక్నాలజీ వినియోగించి కంప్యూటరైజేషన్ ద్వారా బలోపేతం చేయడం జరగనున్నదని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని సేవలు పీఏసిఎస్ ల ద్వారా అంచిందించేందుకు అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని, ఇప్పుడు అందిస్తున్న సేవలకు తోడు మరిన్ని సేవలు అందించనున్నామని తెలిపారు. ప్రతి రైతు కూడా ప్రాథమిక సహకార పరపతి సంఘాలలో సభ్యులుగా నమోదు కావాలని సూచించారు. సహకార రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలని, ఉద్యాన వన శాఖ, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక తదితర వ్యవసాయనుబంధ శాఖల సమన్వయంతో సహకార సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాలను చేరువ చేసి, వారిని చైతన్య పరచి వారి ఆర్థిక సుస్థిరతకు తోడ్పాటు అందించాలని, నాబార్డ్, డిసిసిబి పూర్తి తోడ్పాటు అందించాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో 18న జిల్లా స్థాయిలో డిసిసిబి చిత్తూరు, నెల్లూరు జిల్లాల వారిచే వర్క్ షాప్ ప్రాథమిక సహకార పరపతి సంఘాల కంప్యూటరైజేషన్ అంశంపై, వాటి ఉపయోగాలపై నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఈ నెల 18 నుండి 28 వరకు నిర్వహించనున్న సహకార ఔట్ రీచ్ క్యాంపెయిన్ ను సంబంధిత అధికారులు, వివిధ వర్గాల వారి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా సహకార అధికారిణి, కన్వీనర్ ఎస్.లక్ష్మి నెలవారీగా సంవత్సరం పొడుగునా చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను కమిటీకి వివరించారు. అనంతరం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పోస్టర్ ను కలెక్టర్ జెసి సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిడిఎం నాబార్డ్ సునీల్, డిసిసిబి సీఈఓ చిత్తూరు, నెల్లూరు, మేనేజర్, నెల్లూరు నారాయణ స్వామి, డిప్యూటీ సీఈఓ జుబేద బేగం, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజు, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు సుమతి పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ఎన్ఎస్ఎస్ వలంటీర్‌కు అభినందనలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** నర్సాపూర్ వేదికగా వారం రోజులు పాటు జరిగిన "ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరము 2025" లో పాల్గొన్న కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ చామల రవికుమార్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి అభినందించారు. విద్యార్థులలో సేవా దృక్పథం, జాతీయ సమైక్యత ,భిన్నత్వంలో ఏకత్వం, మతసామరస్యం అనేక అంశాలపై క్యాంపులో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు సుబ్బారావు,జోగి ప్రసాద్, కార్తీక్ మరియు ఆఫీసు సిబ్బంది విద్యాసాగర్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుంకుమార్చనలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ "కగార్"ను బేషరుతుగా ఉపసంహరించాలి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని విశాల అటవీ ప్రాంతాల్ని బడా కార్పొరేట్లకు కట్టబెట్టే లక్ష్యంతో ఆపరేషన్ "కగార్"ను కేంద్ర ప్రభుత్వం తలపెట్టిందని,ఇది ఆచరణలో తన ఫాసిస్టు విధానంలో భాగంగా ఆదివాసీలపై ప్రత్యక్ష సైనిక యుద్ధం చేస్తూ అడవుల్ని నెత్తుటి క్షేత్రంగా మార్చుతున్న మారణకాండకు మరోపేరుగా మారిందని,కావున వెంటనే 'కగార్ ఆపరేషన్ 'ను బేషరుతుగా ఉపసంహరించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసి తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం డిమాండ్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.కగార్ ఆపరేషన్ తక్షణమే నిలిపివేయాలని,దేశంలోని అడవులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే చర్యలను కేంద్రం మానుకోవాలని,ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని,ఆదివాసీల ప్రాణాలను కాపాడాలని ప్లకార్డులు చేత పట్టుకుని నినాదాలు చేశారు.అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పాటూరు వెంకటరత్నం మాట్లాడుతూ గత ఏడాదిగా బస్తరు అబుజ్మడ్ అడవుల్లో ఊచకోత సాగుతోందని మావోయిస్టుల కోసం అనాగరిక వేట సాగిస్తూ,ఆ పేరిట ఆదివాసీల్ని చంపుతున్నారని ఆందోళనల వ్యక్తం చేశారు.ఈ దారుణ హత్యా సంఘటనల మీద సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకొని న్యాయ విచారణ జరపాలని కోరారు.ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం గతంలో ఆమోదించిన అనేక చట్టాలు,ఉత్తర్వులు,శాసనాలు, చట్ట సవరణల్ని క్రమంగా నీరుగార్చుండం,లేదా రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలు అప్రజాస్వామికంగా ఉన్నాయని మండిపడ్డారు.ఆదివాసీల మనుగడకూ,జీవనోపాధికీ గతంలో తెచ్చిన చట్టబద్ద సౌకర్యాలు అన్నింటినీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ప్రకృతి సమతుల్యత,పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి ఉమ్మడి సమస్యలుగా భావించి అడవుల్ని ప్రభుత్వ ఆస్తిగా కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.అడవులు కార్పొరేట్ల ఆస్తిగా మారితే ప్రకృతి సమతుల్యత,పర్యావరణం మరింత కోల్పోయే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయమన్నారు.ఆపరేషన్ 'కగార్ 'కు ప్రత్యక్షంగా గానీ,పరోక్షంగా గానీ సహకరించరాదని చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏ.పి.లో అటవీ ప్రాంతాల సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాల్నీ ఉపసంహరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు పి.లోకేష్ ,కుడుం విజయ్ కుమార్,మహేష్,,ఎన్.వెంకటేష్, పిడిఎస్యూ నాయకులు ధనశేఖర్,వెంకట శ్రీనివాసులు, ఏఐకేఎంఎస్ నాయకులు సురేష్ రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పోరాటం తప్పదు

**సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు**





**పలమనేరు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అర్హత గల ప్రతి నిరుపేద కు పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి గృహ నిర్మాణానికి కావలసిన ముడి సరుకులు ఇసుక, ఇటుక, సిమెంటు, కమ్ములు,కంకర రాష్ట్ర ప్రభుత్వమే సరఫరా చేయాలని సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు,సిపిఐ పలమనేరు నియోజకవర్గం కన్వీనర్ సి.చెన్నకేశవులు,సిపిఐ పుంగనూరు నియోజకవర్గ కార్యదర్శి కే.రామమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పలమనేరు నియోజకవర్గ కన్వీనర్ గా సి.చెన్నకేశవులును కో కన్వీనర్ గా బుర్రా మంజునాథ్ బాబు ను నియమించినట్లు సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు తెలిపారు.

## ప్రజావేదికలో అందిన అర్జీల్లో కొన్నింటి వివరాలు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** రామకుప్పం మండలం గుట్టూరు తాండ గ్రామ పంచాయతీకి చెందిన ఎం.అయ్యా నాయక్ గత 50 సంవత్సరాలుగా సర్వే నెం:130 బ్లాక్ లోని సర్వే నెం.241/2ఏ5 పక్కన ఉన్నటువంటి 2.16 ఎకరాల భూమికి ఎటువంటి పట్టాదారు పాసు పుస్తకం లేదని, పాస్ బుక్ మంజూరు చేయగలరాని కలెక్టర్ ను కోరగా . . పరిశీలించి చర్యలు తీసుకోవాలని రామకుప్పం మండలం తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. రామకుప్పం మండలం చెల్దిగానిపల్లి గ్రామానికి చెందిన ఎన్.పి. వెంకటాచలం తమ గ్రామ రెవెన్యూ లెక్కదాఖలా లోని సర్వే నెం:1బి నందు 1116/1997లో 0.67 సెంట్లు, 129/5 లో 0.50 సెంట్ల భూమి కొనుగోలు చేయడమైనదని, 1997-2004 మధ్య కాలంలో ఇజ్రాయెల్ టెక్నాలజీలో భాగంగా పొలం గట్లు తొలగించారని, ఆ కారణంగా భూమి విస్తీర్ణం 0.43 సెంట్ లకు తగ్గిందని, తిరిగి రీ సర్వే చేసి తన భూమికి సరియైన హద్దులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరగా పరిశీలించి.చర్యలు తీసుకోవాలని రామకుప్పం మండలం తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.3. శాంతిపురం మండలం తిమ్మిరాజుపల్లి గ్రామానికి చెందిన వి.పెద్దన్న తన కుమారుడు మస్క్యులార్ డిస్ట్రబ్ వ్యాధితో బాధపడుతున్నాడని, హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయిస్తున్నానని, వైద్య ఖర్చులకు రూ.50 వేలు మంజూరు చేయగలరని జిల్లా కలెక్టర్ ను కోరగా .. పరిశీలించి చర్యలు తీసుకోవాలని కడ పిడి ని కలెక్టర్ ఆదేశించారు.4. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ప్రత్యంగిరా దేవి ఆలయం సమీపం లోని ఆర్ కె ఎం నగర్ లోని డంపింగ్ యార్డ్ వద్ద రాత్రి పూట చెత్తను కాలుస్తున్నారని, దీని కారణంగా దుర్వాసన వస్తున్నదని, రాత్రి సమయంలో నిద్ర చెడిపోవడంతో పాటు ఆరోగ్యం చెడిపోతున్నదని కాలనీ వాసులు కలెక్టర్ కు విన్నవించగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని కుప్పం మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు.







## అద్దూరు రమణమ్మ ఉత్తరక్రియలో పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల, మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా ఆంధ్రప్రభ బ్రాంచ్ మేనేజర్ సీనియర్ జర్నలిస్టు అద్దూరు రవి మాతృమూర్తి ,అద్దూరు రమణమ్మ ఉత్తరక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా ఆంధ్రప్రభ బ్రాంచ్ మేనేజర్ సీనియర్ జర్నలిస్టు అద్దూరు రవి మాతృమూర్తి అద్దూరు రమణమ్మ ఉత్తరక్రియలో గురువారం నాయుడుపేట పట్టణంలోని చర్చ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి.సంజీవయ్య సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం,ఆయా రాజకీయ పార్టీల నాయకులు శిరసనంబేటి విజయభాస్కరరెడ్డి, నెలవప రాజేష్, 786రఫీ, కలికి మాధవరెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, కిషోర్ యాదవ్, డాక్టర్ శ్రీపతిబాబు, కటకం జయరామయ్య, పసల గంగాప్రసాద్, ఆదవరం నాగూరయ్య, డాక్టర్ సందీప్, కట్టా సుధాకర్ రెడ్డి, కట్టా వెంకటరమణారెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, పోట్లపూడి రాజేష్, గాలి రమేష్ నాయుడు, అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యా, వ్యాపారవేత్తలు పాల్గొని అద్దూరు రమణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుపతి జిల్లా ఆంధ్రప్రభ బ్రాంచ్ మేనేజర్ సీనియర్ జర్నలిస్టు అద్దూరు రవి పరామర్శించారు.



## ఆటో కార్మికుల దగ్గర అధిక వసూలు చేయడాన్ని రద్దు చేయాలి

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆటో కార్మికులతో కలిసి మున్సిపల్ కార్యాలయం దగ్గర ఆటో కార్మికుల దగ్గర అధిక వసులను రద్దు చేయాలని కోరుతూ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శేఖర్ ఏసు నంద కుమార్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయుసీ సీనియర్ నాయకులు వేలన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఆటో కార్మికుల దగ్గర రోజుకు 30 రూపాయలు వసూలు చేయడం లేదు కానీ ఒక నగరిలో మాత్రం టెండర్లు ఎక్కువ పెట్టినమనిబలవంతంగా వసూలు చేస్తున్నారు. ఈరోజు ఉమ్మడి జిల్లాలో ఉన్న రెండు కార్పొరేషన్లు 5 మున్సిపాలిటీలో కూడా ఎంత అధిక మొత్తంలో ఆటో కార్మికుల నుంచి వసూలు చేయడం లేదు కావున ఎప్పటికైనా అధికారులు న్యాయబద్ధంగా నామమాత్రపు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరఫున ఏదైనా జీవో ఉన్నదా ఉంటే జీవో ప్రకారం వసూలు చేయా లని కోరారు. ఈరోజు ఆటో కార్మికులు డీజిల్ రేట్లు పెరిగి, ప్యాసింజర్లు తక్కువ డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్రామాలలో ఉన్నటువంటి ప్రజల్ని పట్టణానికి తీసుకువచ్చి తర్వాత వారిని భద్రంగా తీసుకుపోయి గ్రామాల్లో చేర్చే బాధ్యత ఆటో కార్మికులు చేస్తున్నారు. కార్మికులకు మున్సిపాలిటీలో నిధులు సమకూర్చుకోవడానికి విచ్చలవిడిగా టెండర్లు వదిలి కార్మికులు దగ్గర బలవంతపు వసూలు మానుకోవాలని డిమాండ్ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ మీ సమస్యలను పరిశీలించి చుట్టుపక్కల మున్సిపాలిటీలో ఆటో కార్మికులకు టెండర్లు ఎలా ఉందో విచారించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు వేలన్ ఏఐటీయూసీ నాయకుల భాష ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్ ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు ఏసు నంద కుమార్ అయ్యప్ప గోపాల్ లాజర్ ఆర్ముగం రాజశేఖర్ దయానిధి బుజ్జి ఆయులు. జయశీలన్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.



## బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వి.కోట మేజర్‌న్యూస్ :** వి.కోటలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది.స్థానిక బాలల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బిగ్ టివి ఛానల్ ఆధ్వర్యంలో పి.ఇ.యస్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం ప్రాంతంలో మెడికల్ కళాశాల, దానికి అనుబంధంగా ఆసుపత్రిని ఏర్పాటు చేసేందుకు విశేషంగా కృషి చేశారన్నారు. మెడికల్ కళాశాల ఆసుపత్రి సిబ్బంది మారుమూల ప్రాంతంలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సేవలందించడ హర్షనీయమన్నారు. ఈ వైద్య శిబిరానికి టీవీ జర్నలిస్టులు పూర్తి సహాయ సహకారాలు అందించి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమ న్నారు. బీపీ, షుగర్, గుండె సమస్యలతో పాటు వివిధ రకాల రోగులను ఉచితంగా పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఎంపిక చేసిన రోగులకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద ఉచితంగా పి.ఇ.యస్ ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయబడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఈ ఎస్ ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.



